# సంసిద్ధత

## తెలుగు




**4వ తరగతి**

**ఉపాధ్యాయులకు సూచనలు:**

1. భాషా నైపుణ్యాల సాధనలో భాగంగా జూన్ నెలలో సంసిద్ధత కార్యాచరణ అమలు చేయాలి.
2. ఈ సంసిద్ధత కార్యాచరణ రోజువారి కృత్యాలను ఖచ్చితంగా నిర్వహించాలి.
3. పాఠశాలకు సరఫరా చేసిన వివిధ రకాల బోధనాభ్యసన సామాగ్రి, FLN-TLM Kit, TaRL, Jaadui Pitara Kit, ఇతర వనరులు ఉపయోగించాలి.
4. ముందు రోజు నేర్పిన అంశాలను మరుసటిరోజు పునశ్చరణ చేస్తూ కృత్యాలను కొనసాగించాలి. ప్రతిరోజు ఉక్తలేఖనం నిర్వహించాలి.

https://amaravathiteacher.com

# 1వ రోజు — అక్షరమాల, సరళపదాలు

**అభ్యసన ఫలితాలు :**

- అక్షరమాలలోని అక్షరాలను గుర్తించగలరు. చదవగలరు.
- సరళ పదాలను చదవగలరు, రాయగలరు.

**ఉపాధ్యాయులకు సూచనలు :**

1. అక్షరాల కార్డులు ఉపయోగించి, పిల్లలచే కృత్యాలు చేయించాలి.
2. పిల్లలు వారికి వారే సహకారం అందించుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి.

**భాషాక్రీడ : అక్షరాల బుట్ట**

**అక్షరాల బుట్టలో ఉన్న అక్షరాలను తీసుకొని పదాలను తయారుచేయండి.**

**సూచన:** ఉపాధ్యాయుడు అక్షరాల కార్డులను ఒక బుట్టలో వెయ్యాలి. కొన్ని సరళ పదాలను బోర్డు మీద రాయాలి. విద్యార్థులతో ఆ పదాలలోని అక్షరాలను బుట్టలో నుండి తీసి పదాలు తయారు చేయించాలి.







**రెండక్షరాల పదాలు**

అల, ఇల, ఈత, ఉమ,
ఎర, గద, జడ, ఈగ
వల, వడ, నస, దయ

**మూడక్షరాల పదాలు**

అలక, ఆమడ, ఇతర
ఉడత, ఊయల, ఎడమ
అరక, పనస, మడత

**నాలుగక్షరాల పదాలు**

పకపక, పడమర, తలగడ
చకచక, ఒకటవ, గజగజ
దడదడ, అలమర, జరజర

**కింది వాక్యాలను చదవండి.**

1. ఈ జడ అమల జడ. 2. ఊరవతల ఊడల ఊయల. 3. ఆ గంట జయ గంట. 4. మనం చదవగలం.

సాధనపత్రం 1

# అక్షరమాల, సరళపదాలు

తేది

## చదవడం - వ్యక్తపరచడం

**అక్షరమాల**

అచ్చులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ |
| ఋ | ౠ | ఎ | ఏ | ఐ | |
| ఒ | ఓ | ఔ | అం | అః | |

హల్లులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | |
| చ | ఛ | జ | ఝ | ఞ | |
| ట | ఠ | డ | ఢ | ణ | |
| త | థ | ద | ధ | న | |
| ప | ఫ | బ | భ | మ | |
| య | ర | ల | వ | శ | ష |
| స | హ | ళ | క్ష | ఱ | |

**1) కింద గీత గీసిన పదాలలోని అక్షరాలను అక్షరమాల పటంలో గుర్తించి చదవండి.**

1. జడ 2. ఈక 3. దండ 4. గంట 5. ఆట 6. ఔటు

7. పడవ 9. ఉడత 10. బలపం 11. అరక 12. పనస 13. శనగ

## రాయడం

**2) కింది సూచనల ఆధారంగా పదాలను చదవండి. రాయండి.**

**కృత్యం 1**


| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| జ | గ | ల | డ |ప | త |

ఉదా: 1, 3, 2 జలగ

**కృత్యం 2**

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
|---|---|---|---|---|---|---|
| ఇ | లం | హం | ల | స | ఒ | క |

ఉదా: 1, 4 ఇల



1, 6 ____________

2,4,5 ____________

1, 4 ____________

5,4,2 ____________

6,3,2,4 ____________


6, 7 ____________

3, 5 ____________

7, 4 ____________

2,7 ____________

4,7,4,7____________



**3) కింది పదాలను చదవండి. ఇటువంటి మరికొన్ని పదాలు రాయండి.**

| | క | గ | చ | త | న |
|---|---|---|---|---|---|
| **ఉదా :** | కలప | గడప | చలమ | తబల | నడక |
| | ________ | ________ | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ | ________ | ________ |

**4) కింది పదాలకు 'డం' చేర్చి చదవండి. రాయండి.**

ఉదా ॥ ఊగడం

1. ఆడ _____ 2. తరగ _____ 3. పలక _____

4. నడప _____ 5. అరవ _____ 6. కరవ _____

**5) ఉక్తలేఖనం:**

1. ____________ 2. ____________ 3. ____________ 4. ____________

5. ____________ 6. ____________ 7. ____________ 8. ____________

9. ____________ 10. ____________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT

# 2వ రోజు అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలు

**అభ్యసన ఫలితాలు :**

- అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలను గుర్తించగలరు. చదవగలరు.
- అల్పప్రాణాక్షర, మహాప్రాణాక్షర పదాలను రాయగలరు.

## భాషాక్రీడ : రైలు ఆట


అల్పప్రాణాక్షరాలను, మహాప్రాణాక్షరాలను కార్డులపై రాసి, విద్యార్థులకు ఇవ్వవలెను. పిల్లలు ఆ కార్డులను పట్టుకొని రైలులా కదులుతూ ఉంటారు. ఉపాధ్యాయుడు ఒకచోట నిలబడి ఏ అక్షరాన్ని చెబితే ఆ అక్షరాన్ని పట్టుకున్న విద్యార్థి ఉపాధ్యాయుడి వద్ద ఆగవలెను.




## కృత్యం : కింది పదాలను చదవండి. చిత్రాలతో జతపరచండి.

ఖరం 

ఋషం 

కమఠం 


పింఛం 

భవనం 

ఫలం 

ఢంకా 

మేఘం 

రథం 

ధనం 

## కింది మహాప్రాణాక్షరాల పదాలను, వాక్యాలను చదవండి.

ఏనుగు ఘీంకారం    నెమలి పింఛం    దేవుని రథం    రాజభవనం    మేఘమాల    ఋషం

కమఠం నీటిలో ఈదుతుంది.    ఘటం నిండా నీరు ఉంది.

AP SCERT

సాధనపత్రం 2

# అల్పప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలు

తేది

**అక్షరమాల**

అచ్చులు

అ ఆ ఇ ఈ ఉ ఊ
ఋ ౠ ఎ ఏ ఐ
ఒ ఓ ఔ అం అః

హల్లులు

క ఖ గ ఘ ఙ
చ ఛ జ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ
య ర ల వ శ ష
స హ ళ క్ష ఱ

## చదవడం - వ్యక్తపరచడం

**1) కింది మహాప్రాణాక్షరాలను అక్షరమాల పటంలో గుర్తించి, చదవండి.**

ఖ భ ఘ ఛ ఫ ధ ఝ ఠ ఢ

**2) కింది పదాలను చదవండి. మహాప్రాణాక్షరాలకు గీత గీయండి.**

1. కమఠం 2. మేఘం 3. ఝషం 4. ధనం 5. ఫణి

6. కథ 7. ఖరం 8. భరణం 9. పింఛం 10. ఢమఢమ



## రాయడం

**3) కింది పదాల ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**

( అల, ఊడ, గద, ఆట, మంట)

1. సముద్రంలో ఎగసి పడేది ఏమిటి? __________
2. పిల్లలు ఎక్కువగా ఇష్టపడేది ఏమిటి? __________
3. చలికాలంలో వెచ్చదనం కోసం కాచుకొనేది ఏది? __________
4. మర్రిచెట్టు నుండి వేలాడేది ఏది? __________
5. ఆంజనేయుని భుజంపై ఉండే ఆయుధం పేరేమిటి? __________



**4) కింది వాటిలో మహాప్రాణాక్షరాలతో ఉన్న పదాన్ని గుర్తించండి.**

1. అ) కంచం ఆ) లంచం ఇ) పింఛం ఈ) మంచం (    )

2. అ) భవనం ఆ) బడి ఇ) బండి ఈ) బంక (    )

3. 'ఠ' అనే మహాప్రాణాక్షరంతో ఉన్న పదాన్ని రాయండి. __________________

**5) ఉక్తలేఖనం:**

1. __________ 2. __________ 3. __________ 4. __________

5. __________ 6. __________ 7. __________ 8. __________

9. __________ 10. __________

ఉపాధ్యాయుని సంతకం



https://amarayathiteacher.com

AP SCERT

# 3వ రోజు — గుణింత గుర్తుల పరిచయం

**అభ్యసన ఫలితాలు :**

- గుణింత గుర్తులను గుర్తించగలరు. చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.


**భాషాక్రీడ : జట్టు ఆట**

పిల్లలను రెండు జట్లుగా చేయాలి. మొదటి జట్టువారు అచ్చుల కార్డులు తీసుకోవాలి. రెండవ జట్టువారు గుణింత గుర్తుల కార్డులు తీసుకోవాలి. ఉపాధ్యాయుల సూచనలు అనుసరించి అచ్చుల కార్డులతో గుణింత గుర్తుల కార్డులు జతపరచాలి.






**కృత్యం-: ఇచ్చిన అక్షరాలకు గుణింత గుర్తులను చేర్చి పదాలను తయారు చేసి చదవండి.**




**కృత్యం-: కింది గుణింతాక్షర పదాలను చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆకాశం | - | పానకం | కిటికి | - | చిలిపి |
| కీటకం | - | చీలిక | గుబురు | - | బుడుగు |
| మూలుగు | - | గూడూరు | కృప | - | గృహము |
| తెలుగు | - | వెలుగు | జేజేలు | - | చేను |
| కైకేయి | - | మైలు | గొలుసు | - | చొరవ |

**కింది వాక్యాలను చదవండి. చిత్రం చూసి ఇలాంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

చదవడం రావాలంటే గుణింతాలు రావాలి.

చదవడం రావాలంటే సాధన చేయాలి.



AP SCERT

సాధనపత్రం 3

# గుణింత గుర్తుల పరిచయం

తేది

## చదవడం - వ్యక్తపరచడం

1) కింది గుణింత గుర్తులను వాటి అచ్చులతో జతపరచండి.

| | |
|---|---|
| ి | ఊ |
| ొ | అః |
| ✓ | ఇ |
| ం | ఏ |
| ూ | ఒ |
| ే | అం |
| ః | అ |

| | |
|---|---|
| ా | ఐ |
| ౌ | ఎ |
| ీ | ఉ |
| ె | ఔ |
| ై | ఓ |
| ు | ఈ |
| ో | ఆ |

2) కింది పదాలలో దీర్ఘం (ా), కొమ్ము (ు), ఒత్వం (ొ), ఐత్వం (ై), గుణింతాక్షరాలతో కూడిన పదాలకు సున్నా ' ◯ ' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| జామ | తేలు | బొంగరం | కూజా | కైక |
| గౌరవం | మైలవరం | కొంగ | గునపం | పావడా |
| మేడ | నురుగు | గురువు | కాగడా | కిటికి |





## రాయడం

3) కింది పట్టికలో గుణింతాక్షర పదాలను రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే |
|---|---|---|---|---|---|---|---|---|
| క | కా | కి | కీ | కు | కూ | కృ | కె | కే |
| గ | | | | | | | | |
| చ | | | | | | | | |
| త | | | | | | | | |
| న | | | | | | | | |

4) ఉక్తలేఖనం:

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం



https://amaravathiteacher.com

AP SCERT

# 4వ రోజు గుణింత పదాలు( ెం , ా, ి, ీ )




**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ెం, ా, ి, ీ గుణింత గుర్తులను గుర్తించగలరు. చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

**అభినయగేయం :** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి. గేయంలో ెం, ా, ి, ీ గుణింతాక్షర పదాలకు సున్నా 'O' చుట్టండి.


పాల బుగ్గల పాపాయి
పకపక పకపక నవ్వింది
కిటికీ చాటున మా బాబు
పాప నవ్వులను చూశాడు
మీగడ పాలను తెచ్చాడు
పాపాయి చేతికి ఇచ్చాడు
ఇద్దరు కలిసి తాగారు
బడికి చకచక పోయారు.





**భాషాక్రీడ :**

నలుగురు విద్యార్థులు గుణింత గుర్తులు గల కార్డులను తీసుకుంటారు. మరొక నలుగురు విద్యార్థులు హల్లు అక్షరాలను తీసుకుంటారు. గుణింత గుర్తులను అక్షరానికి జత చేసి గుణింతాక్షరాలను తయారుచేసి చదువుతారు. ెం, ా, ి, ీ గుణింత గుర్తులతో హల్లులను కలిపి పదాలను తయారు చేయించి, చదివించాలి.




**కృత్యం : కింది గుణింత పదాలను చదవండి.**

| ెం | ా |
|---|---|
| కలం | కాలం |
| గద | గాడిద |
| చదరం | చాప |
| జత | జామ |
| తబల | తాత |

| ి | ీ |
|---|---|
| గిలక | గీత |
| చిలక | చీమ |
| జింక | జీడి |
| మిడత | మీగడ |
| పిలక | పీత |



**కింది వాక్యాలను చదవండి. ఇలాంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

కాయ కాయ. ఏమి కాయ? జామకాయ.    వానా వానా కురిసింది.    వాకిలి అంతా తడిసింది.

AP SCERT

సాధనపత్రం 4

## గుణింత పదాలు ( ˊ, ా, ి, ీ )

తేది ______

### చదవడం - వ్యక్తపరచడం


**1) కింది పదాలను చదవండి. చిత్రంతో జతపరచండి.**


వాన



పార


పాప


చాప


చీమ


వీణ


గిలక


కిటికి

### రాయడం

**2) గళ్ళల్లో ఉన్న అక్షరాలతో పదాలు తయారు చేసి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| రా | ధ | మా | య |
| గి | మ | త | ట |
| ల | పి | సీ | పీ |
| క | వి | జ | పా |

రాధ ______ ______

______ ______

______ ______

______ ______

**3) కింది అక్షరాలను కలిపి చదవండి. పదాలను రాయండి.**



కా — య ______
కా — డ ______
కా — పలా ______
కా — గడ ______

పీ — ట ______
పీ — క ______
పీ — పా ______
పీ — త ______



**4) ఉక్తలేఖనం:**

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం ______

AP SCERT

# 5వ రోజు

## గుణింత పదాలు ( ు, ూ, ృ)

**అభ్యసన ఫలితాలు :**
- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ు, ూ, ృ గుణింత గుర్తులను గుర్తించగలరు. చదవగలరు.
- గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

**అభినయగేయం :** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి. గేయంలో ు, ూ, ృ గుణింతాక్షర పదాలకు సున్నా '◯' చుట్టించండి.

ఆదివారం నాడు అరటి మొలిచింది
సోమవారం నాడు సుడివేసి పెరిగింది
మంగళవారం నాడు మారాకు తొడిగింది
బుధవారం నాడు బుజ్జి గెల వేసింది
గురువారం నాడు గుబురులో దాగుంది
శుక్రవారం నాడు చూడగా పండింది
శనివారం నాడు చకచకా గెల కోసి
అందరికీ పంచెదము అరటి అత్తములు
కృతి, ధృతి ఆరగించారు అరటి అత్తములు.




**భాషాక్రీడ :**

ముగ్గురు విద్యార్థులు గుణింత గుర్తులు గల కార్డులను తీసుకుంటారు. మరొక నలుగురు విద్యార్థులు హల్లు అక్షరాలను తీసుకుంటారు. గుణింత గుర్తులను అక్షరానికి జతచేసి గుణింతాక్షరం తయారు చేస్తారు. **ు, ూ, ృ,** గుణింత గుర్తులతో హల్లులను కలిపి పదాలను తయారు చేయించి చదివించండి.



**కృత్యం : కింది గుణింత పదాలను చదవండి.**

| ు | ూ | ృ |
|---|---|---|
| కుడుము | కూతురు | కృప |
| గుడి | గూడు | గృహం |
| తురుము | తూకం | తృణం |
| ముసుగు | మూత | మృగం |




**కింది వాక్యాలను చదవండి. చిత్రం చూసి ఇలాంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

కుడుములు చాలా రుచిగా ఉంటాయి. గడపకు పసుపును పూయాలి.

AP SCERT

సాధనపత్రం **5**

# గుణింత పదాలు ( ు, ూ, ృ)

తేది

## చదవడం - వ్యక్తపరచడం

**1) కింది అక్షరాలతో పదాలు తయారు చేయండి. వాటిని చదవండి. రాయండి.**




తూనీగ ________ ________
________ ________ ________
________ ________ ________
________ ________ ________

## రాయడం

**2) గీత గీసిన అక్షరానికి ు , ూ, ృ లలో సరైన గుణితం చేర్చి, పదం రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| <u>క</u>ర | కూర | <u>ద</u>డి | ________ | <u>మ</u>న<u>గ</u> | ________ |
| <u>గ</u>హం | ________ | <u>మ</u>గం | ________ | <u>పలప</u> | ________ |
| గా<u>జ</u> | ________ | <u>బ</u>డగ | ________ | <u>కతర</u> | ________ |





**3) కింది అక్షరాలను ఖాళీలలో రాయండి.**

( లు, గృ, కృ, ను, పు, వు, మూ, పూ)

ఆ______పా______బలం.

నే______రే______ఊరు వెళ్తాను.

______హం అంటే ఇల్లు.

______ప అంటే దయ.

ఈ______లు______ర ఎంత?





**4) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT



https://amaravathiteacher.com


# 6వ రోజు గుణింత పదాలు ( ా , ే , ై )

**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ా,ే,ై గుణింత గుర్తులను గుర్తించగలరు. గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

**అభినయగేయం :** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించి. గేయంలో ా , ే , ై గుణింతాక్షర పదాలకు సున్నా '◯' చుట్టించండి.

ఎండాకాలం వచ్చింది
ఎండలు మెండుగ తెచ్చింది
చెరువులు, ఏరులు ఎండాయి
మేఘాలన్నీ నిండాయి
వానలు జోరుగ కురిసాయి
పంటలు బాగా పండాయి
రైతుల ఆశలు తీరాయి
అందరి మనసులు మురిసాయి.



**భాషాక్రీడ :**

ఒక చార్టుపై ా, ే, ై గుణింత గుర్తులను రాయాలి. ముగ్గురు విద్యార్థులు ఒక్కొక్క అక్షరం, ఒక్కొక్క గుర్తుపై పెడతారు. మిగిలిన విద్యార్థులు ఒక్కొక్కరుగా తయారైన గుణింతాక్షరాలను బోర్డు మీద రాస్తారు. నూతనంగా తయారైన గుణింతాక్షరాలకు ముందు రోజు నేర్చుకున్న అక్షరాలను కలిపి పదాలు తయారు చేస్తారు.



**కృత్యం : కింది గుణింత పదాలను చదవండి.**

| ా | ే | ై |
|---|---|---|
| కెంపు | కేక | కైక |
| పెసలు | చేను | పైరు |
| గెల | గేదె | నైలు |
| చెరువు | జేజేలు | మైదానం |

**కింది వాక్యాలను చదవండి. పై గేయం చిత్రాలు చూసి ఇలాంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

మేఘాలు, పైరు మీద వానలు కురిపించాయి.
రైతు పైరు ఏపుగా పెరిగింది.

సాధనపత్రం 6

# గుణింత పదాలు ( ె, ే, ై )

తేది

## చదవడం - వ్యక్తపరచడం



**1) కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి.**

1. కింది వాటిలో 'అల' కు సమానమైన అర్థం వచ్చే పదం ఏది? (      )

అ) గెల   ఆ) నెల   ఇ) కెరటం   ఈ) పెరుగు.

2. కింది పదాలలో ' ై ' ఉన్న పదాన్ని గుర్తించండి. (      )

అ) గెలుపు   ఆ) వేగం   ఇ) నైలు నది   ఈ) కేక

3. మే... మే... అని అరిచే జంతువు ఏది?

______________________



## రాయడం

**2) కింది వాక్యాలలోని ె, ే, ై పదాలను గుర్తించి రాయండి.**

సెలవులు వస్తే సైకిల్‌పై విహారయాత్రకు వెళదాము.

పూతరేకులు, జిలేబీలు, గారెలు, బూరెలు తిందాము.

సంపెంగలు, చేమంతులను కొందాము. చెరువులో చేపలు పడదాము.

సెలవులు ________ ________ ________ ________


________ ________ ________ ________ ________

________ ________ ________ ________ ________



**3) కింది ఖాళీలను బ్రాకెట్లలోని సరైన ె, ే, ై పదాలతో పూరించండి.**

1. పశువులకు ________ దొరికింది.   (మేత / కోత)
2. మామ ________ కు వెళ్ళాడు.   (గూడూరు / మైసూరు)
3. వైజాగ్ వెళ్ళడానికి ________ ఎక్కాము.   (రైలు / బస్సు)
4. ________ ను చిలికితే మజ్జిగ వస్తుంది.   (పెరుగు / మీగడ)



**4) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT

# 7వ రోజు

## గుణింత పదాలు ( ొ, ో, ౌ )

**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ొ, ో, ౌ గుణింత గుర్తులను గుర్తించగలరు. గుణింత పదాలను చదవగలరు, రాయగలరు.

**అభినయగేయం :** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించి. గేయంలోని ొ, ో, ౌ గుణింతాక్షర పదాలకు సున్నా '◯' చుట్టించండి.

కొంటె కోతి వచ్చింది
పౌడరు డబ్బా తీసింది
చెంగుచెంగున గెంతింది
కొమ్మ మీదకు చేరింది
కోతిపిల్లకు పూసింది
గంతులు వేసి మురిసింది.




**భాషాక్రీడ :**

పిల్లలకు ొ, ో, ౌ గుణింత గుర్తులను రాసిన చేతి తొడుగులను వేయాలి. పిల్లలు ఆ తొడుగుల కింద హల్లులు పెడతారు. తయారైన గుణింతాక్షరాలను గ్రీన్‌బోర్డుపై రాస్తారు. నూతనంగా తయారైన గుణింతాక్షరాలకు ముందు రోజు నేర్చుకున్న అక్షరాలను కలిపి పదాలు తయారు చేస్తారు.




**కృత్యం : కింది గుణింత పదాలను చదవండి.**

| ొ | ో | ౌ |
|---|---|---|
| కొంగ | కోడి | కౌజు |
| గొడుగు | గోడ | గౌరి |
| చొరవ | చోటు | చౌక |
| దొంగ | దోమ | దౌడు |
| పొదుపు | పోరు | పౌరుషం |




**కింది వాక్యాలను చదవండి. పదాల నిచ్చెన చిత్రంలో పదాలను ఉపయోగించి ఇటువంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

కొలనులో కొంగ, మొసలి కలవు.
గౌరి గౌను తొడిగింది.
బయట జోరీగల మోత.
కోటలో రాణి ఉంది.

AP SCERT

సాధనపత్రం 7

# గుణింత పదాలు ( ొ, ో, ౌ )

తేది ____________

## చదవడం - రాయడం

**1) కింది అక్షరాలు కలిపి పదాలు రాయండి.**

గొ — తమి ________ / హతి ________ / రి ________

మొ — త ________ / టు ________ / కు ________

కొ — సరు ________ / లిమి ________ / రత ________

పౌ — రుడు ________ / రుషం ________ / డరు ________

తో — డు ________ / వ ________ / లు ________

సొ — గసు ________ / రకాయ ________ / న ________

**2) కింది వాక్యాలలోని ఖాళీలలో ఒత్వం ( ొ ), ఓత్వం ( ో ),ఔత్వం ( ౌ ) లతో వచ్చే పదాలు రాయండి.**

1. పాప మెడలో బంగారు ________ (గాజులు / గొలుసు)
2. పొట్లకాయ ________ గా ఉంటుంది. (బరువు / పొడవు)
3. ________ కూతకు నిద్రలేవాలి. (కోడి / కాకి)
4. ________ ఒక ఆకుకూర. (గోంగూర / అల్లం)
5. ________ పఠనం మంచిది. (మౌన / నవల)
6. ________ భూమిలో పంటలు పండవు. (రేగడి / చౌడు)





**3) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________

5. ________ 6. ________ 7. ________ 8. ________

9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం ________

AP SCERT



https://amaravathiteacher.com

## 8వ రోజు — ఒత్తుల పరిచయం



**అభ్యసన ఫలితాలు :**

- ఒత్తులను గుర్తించగలరు. చదవగలరు.
- ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు.

**భాషాక్రీడ :**

పిల్లలను రెండు జట్లుగా చేయాలి. మొదటి జట్టువారు హల్లుల కార్డులు తీసుకోవాలి. రెండవ జట్టువారు ఒత్తుల కార్డులు తీసుకోవాలి. ఉపాధ్యాయుల సూచనలు అనుసరించి హల్లుల కార్డులతో ఒత్తుల కార్డులు జతపరచాలి.

**ఉదా:** క - ్క, చ - ్చ, ప - ్ప, ర - ్ర, ల - ్ల




**కృత్యం : కింది పదాలను చదవండి. వాటిలో గ్గ, చ్చ, జ్జ, క్క, ్ర, మ్మ ఒత్తుల పదాలకు సున్నా '○' చుట్టండి.**

**ఉదా:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మొ(గ్గ) | రచ్చ | సజ్జ | అక్క | క్ర | అమ్మ |
| దిగ్గజం | కుచ్చులు | బుజ్జాయి | చక్కెర | గుర్రం | కమ్మని |
| ఉగ్గుపాలు | గచ్చునేల | సజ్జనులు | ఉక్కుపాదం | బర్రెపాలు | నిమ్మకాయ |

**కింది వాక్యాలను చదవండి. చిత్రం చూసి ఇలాంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

కొబ్బరి చెట్టు ఎత్తుగా ఉంటుంది.

పిచ్చుక గూడు కట్టింది.

ఆకాశంలో చుక్కలు ఉన్నాయి.

తెల్లని జాబిల్లి అందంగా ఉంది.

నల్లని కుక్క వేగంగా పరిగెత్తింది.



AP SCERT

సాధనపత్రం 8

## ఒత్తుల పరిచయం

తేది

### చదవడం - రాయడం

**1) కింది ఒత్తు పదాలను చదవండి. అవే ఒత్తులను ఉపయోగించి పదాలను రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అగ్గి | పుట్ట | గుడ్డ | సుత్తి | ఎద్దు | చిన్ని |
| దగ్గు | ______ | ______ | ______ | ______ | ______ |
| ముచ్చట | గజ్జెలు | మద్దెల | పచ్చన | కట్టెలు | రెప్పలు |
| ______ | ______ | ______ | ______ | ______ | ______ |

**2) కింది ఖాళీలలో సరైన ద్విత్వాక్షరాలను రాయండి. చదవండి.**

| | |
|---|---|
| క ______ త ______ | (న్న, ల్లి) |
| కొ ______ బు ______ | (క్ర, వ్వ) |
| సు ______ ము ______ | (ద్ద, క్క) |
| మ ______ చె ______ | (క్రి, ట్టు) |
| స ______ బి ______ | (బ్బ, ళ్ళ) |





**3) కింది ద్విత్వాక్షర పదాలను సరిచేసి రాయండి. చదవండి.**

| | | |
|---|---|---|
| మబు మబ్బు | కర ______ | బసు ______ |
| అమ ______ | బల ______ | గవ ______ |
| లక ______ | అత ______ | నెయి ______ |
| వదు ______ | అన ______ | అవ ______ |

**4) ఉక్తలేఖనం:**

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

9. ______ 10. ______

ఉపాధ్యాయుని సంతకం



https://amaravathiteacher.com

AP SCERT


# 9వ రోజు ద్విత్వాక్షర పదాలు ( ్క ్గ ్చ ్జ ్ట ్డ ్త ్న ్మ ్ల )

**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- క, గ, చ, జ, ట, డ, త, న, మ, ల ఒత్తులను గుర్తించగలరు. ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు.

**అభినయగేయం :** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించి, గేయంలోని ఒత్తు పదాలకు ‘ ◯ ’ చుట్టించండి.

చక్కని చుక్క మా అక్క
మల్లె మొగ్గలు కోసింది
పచ్చని చీరను కట్టింది
పూలసజ్జను తీసింది
బుట్టబొమ్మలా నడిచింది
ఒడ్డాణం సరిచేసింది
అత్తారింటికి బయలుదేరుతూ...
నాన్నకు దండం పెట్టింది.



**భాషాక్రీడ : చేపను పట్టు – పదం చెప్పు.**

ఒక బుట్టలో చేపల ఆకారాలపై క్క, గ్గ, చ్చ, జ్జ, ట్ట, డ్డ, త్త, న్న, మ్మ, ల్ల ద్విత్వాక్షరాలు రాసి ఉంచాలి. ఒక్కొక్క విద్యార్థి వచ్చి ఒక్కొక్క చేప బొమ్మ తీస్తాడు. ఏ అక్షరం వస్తే ఆ ద్విత్వం వచ్చే ఒక పదం గ్రీన్‌బోర్డుపై రాస్తాడు.




**కృత్యం : కింది పదాలను చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అక్క | చక్కని | చిక్కుడుకాయ | సజ్జ | బజ్జీలు | సజ్జనులు |
| పగ్గం | దిగ్గజం | సగ్గుబియ్యం | కట్ట | కట్టడి | మట్టి పని |
| పచ్చ | ముచ్చట | కుచ్చుల జడ | గడ్డ | గొడ్డలి | గడ్డపార |

**కింది వాక్యాలను చదవండి. చిత్రం చూసి ఇలాంటి వాక్యాలు మరికొన్ని చెప్పండి.**

అక్క ముక్కుకు చక్కని ముక్కెర.
పచ్చని పచ్చికపై పిచ్చుక వాలింది.
చెట్టుపైన తేనె పట్టు ఉంది.
నాన్న, అన్న అన్నవరం వెళ్ళారు.



AP SCERT

సాధనపత్రం 9 | ద్విత్వాక్షర పదాలు ( ్క ్గ ్చ ్జ ్ట ్డ ్త ్న ్మ ్ల ) | తేది

## చదవడం - రాయడం

**1) కింది పొడుపు కథల్లో ' క్క, య్య ' ఒత్తులను సరైన ఖాళీలో రాయండి. చదవండి.**

1. ము_____మీదకె_____ముందరి చెవులనొ_____
   ట____నొ _____ల సోకు జారిందంటే పుటు___.
2. చె_____ని కుండ వె_____ని సున్నం
   పొ_____ని నీళ్లు తి_____గ నుండు.





**2) కింది ఖాళీలను పూరించండి.**

తువ్వాయి తువ్వాయి ఏమి తువ్వాయి?
తువ్వాయి తువ్వాయి ______ తువ్వాయి. (చిన్ని / మున్ని)
తువ్వాయి కాళ్లకు ఏమి ఉన్నాయి?
తువ్వాయి కాళ్లకు ______ ఉన్నాయి. (గజ్జెలు/ ముళ్ళు)



**3) కింది పదాలను సరైన పదంతో జతపరిచి రాయండి.**

ఉదా: చిన్నచెట్టు

| | | |
|---|---|---|
| చిన్న | అత్త | __________ |
| పూల | చెల్లి | __________ |
| | సజ్జ | __________ |
| | చెట్టు | __________ |
| | బుట్ట | __________ |

**4) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________
5. ________ 6. ________ 7. ________ 8. ________
9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amaravathiteacher.com

# 10వ రోజు ద్విత్వాక్షర పదాలు( ్ద ్ప ్బ ్య ్ర ్వ ్శ ్ష ్స ్వా )

**అభ్యసన ఫలితాలు :**

- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- ద, ప, బ, య, ర, వ, శ, ష, స, హ ఒత్తులను గుర్తించగలరు, ఒత్తు పదాలను చదవగలరు, రాయగలరు.


**అభినయ గేయం:** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించి, గేయంలోని ఒత్తు పదాలకు సున్న'○'చుట్టించండి.

అవ్వ అయ్యను పిలిచింది
వెండి పళ్ళెం తీసింది
కొర్ర బువ్వ పెట్టింది
ముద్ద పప్పు వేసింది
కమ్మని నెయ్యి కలిపింది
లెస్స లెస్స అంటుంటే...
నిశ్శబ్దంగా తినమంది.



**భాషాక్రీడ :**

విద్యార్థులను రెండు జట్లుగా చేయాలి. మొదటి జట్టువారు ద్ద, ప్ప, య్య, ర్ర, వ్వ, శ్శ, ష్ష, స్స, హ్వ ద్విత్వాక్షర కార్డులలో ఒక దానిని తీసుకోవాలి. రెండవ జట్టువారు ఆ ద్విత్వాక్షరానికి సంబంధించిన పదాన్ని పదాల కార్డుల నుండి తీయాలి. ఆ ద్విత్వాక్షరాన్ని, పదాలను గ్రీన్‌బోర్డ్‌పై రాయాలి.




**కృత్యం : కింది పదాలను చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ముద్ద | పద్దులు | చద్దిమూట | గుర్రం | కర్రలు | బర్రెపాలు |
| కప్ప | చెప్పులు | అప్పడాలు | కవ్వం | మువ్వలు | పాపనవ్వు |
| సబ్బు | మబ్బులు | రుబ్బురోలు | బస్సు | యశస్సు | ఆశీస్సులు |
| కొయ్య | తియ్యని | రొయ్యమీసం | బల్లి | మర్రిచెట్టు | కళ్ళు |

**కింది వాక్యాలను చదవండి. చిత్రం చూసి ఇలాంటి వాక్యాలు చెప్పండి.**

అమ్మ చేతిముద్ద గోరుముద్ద.
మునులు చేసేది తపస్సు.
మామయ్య కొయ్యగుర్రం తెచ్చాడు.
అత్త రవ్వలదుద్దులు పెట్టింది.
అప్పుచేసి పప్పుకూడు.



AP SCERT

సాధనపత్రం **10**

## ద్విత్వాక్షర పదాలు ( ్ద ్ప ్బ ్య ్ట ్మ ్శ ్ష ్న ్వా )

తేది ____________




### చదవడం - రాయడం

**1) కింది చిత్రాలకు సరైన పదాలను జతపరచండి.**





- ధనస్సు
- మద్దెల
- కప్ప
- మబ్బు
- ఉయ్యాల
- కొమ్మ

**2) కింది ఒత్తు పదాలను చదివి, అలాంటి ఒత్తు పదాలను రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| గద్దె | చద్ది | గొప్ప | దెబ్బ | అయ్య | కర్ర |
| ________ | ________ | ________ | ________ | ________ | ________ |
| బుర్ర | పెళ్ళి | జువ్వి | కాళ్ళు | అబ్బాయి | ఉయ్యూరు |
| ________ | ________ | ________ | ________ | ________ | ________ |

**3) కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని రాయండి.**

1. మామిడి చెట్టు తొర్రలో ________ ఉంది. (   )

   అ) అట్ట   ఆ) పిట్ట   ఇ) తట్ట   ఈ) మట్ట

2. కొండపల్లిలో ________ బొమ్మలు తయారు చేస్తారు. (   )

   అ) మట్టి   ఆ) కొయ్య   ఇ) గుడ్డ   ఈ) తోలు

3. అక్క పూల ________ కోసింది. (మొగ్గలు / కాయలు)

**4) ఉక్తలేఖనం:**

1. ____________ 2. ____________ 3. ____________ 4. ____________

5. ____________ 6. ____________ 7. ____________ 8. ____________

9. ____________ 10. ____________

ఉపాధ్యాయుని సంతకం ____________

AP SCERT

# 11వ రోజు

## సంయుక్తాక్షర పదాలు

**అభ్యసన ఫలితాలు :**


- గేయాన్ని అభినయంతో పాడగలరు.
- సంయుక్తాక్షర పదాలను గుర్తించగలరు, సంయుక్తాక్షర పదాలను చదవగలరు, రాయగలరు.


**అభినయగేయం :** కింది గేయాన్ని విద్యార్థులతో అభినయంతో పాడించండి. గేయంలోని సంయుక్తాక్షర పదాలకు సున్నా '◯ ' చుట్టించండి.



జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం
గుర్రాలు తిన్న గుగ్గిళ్ళు జీర్ణం
ఏనుగు తిన్న వెలక్కాయ జీర్ణం
అర్జునుడు తిన్న అరటిపళ్ళు జీర్ణం
భీముడు తిన్న పిండి వంటలు జీర్ణం
పాపాయి తాగిన పాలు, ఉగ్గు జీర్ణం.

**భాషాక్రీడ : రంగు రంగుల పూలు - సంయుక్తాక్షర పదాలు**




1. పువ్వు ఆకారంలో మధ్యన అక్షరం, రేకులలో ఒత్తులు ఉండేలా బోధనాభ్యసనసామగ్రి తయారు చేసుకోవాలి. పిల్లలకు ఆ పువ్వు చిత్రాన్ని ఇచ్చి మధ్యలో ఉన్న అక్షరానికి రేకులలో ఉన్న ఒత్తును చేర్చి సంయుక్తాక్షరం తయారు చేయమని చెప్పాలి. ఆ అక్షరం వచ్చే విధంగా పదాలు రాయించాలి.

   ఉదా: ర్క - మర్కటం, ర్జ - గర్జన

2. మరొక పువ్వులో మధ్యన ఒత్తు రాయాలి. రేకులలో అక్షరాలు రాయాలి. అక్షరాన్ని, ఒత్తును కలుపుతూ సంయుక్తాక్షరాలు రాయాలి. ఏర్పడిన సంయుక్తాక్షరంతో పదాలు రాయించాలి.

   ఉదా: ద్ర - నిద్ర, క్ర - చక్రం


**కింది వాక్యాలను చదవండి. మీరు సొంతంగా మరికొన్ని వాక్యాలు చెప్పండి.**

ప్రతిరోజూ వార్తాపత్రిక చదవాలి.

విద్యాలయం పవిత్ర దేవాలయం.

సముద్ర తీరాన సూర్యోదయం బాగుంది.

ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తున్నాయి.



సాధనపత్రం **11**

# సంయుక్తాక్షర పదాలు

తేది ____________

## చదవడం - వ్యక్తపరచడం





**1) కింద ఇచ్చిన పదాలలో సంయుక్తాక్షర పదాల కింద గీత గీయండి. చదవండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| సూర్యుడు | బొప్పాయి | కొబ్బరి | స్వర్ణ | గబ్బిలం | పర్వతం |
| పెళ్ళి | వార్తాపత్రిక | సబ్బు | వర్షం | మజ్జిగ | గర్జన |

## రాయడం

**2) కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి, రాయండి.**

1. పదమూడు తర్వాత వచ్చే సంఖ్య ఎంత? (      )

   అ) పన్నెండు    ఆ) పద్నాలుగు    ఇ) పద్దెనిమిది    ఈ) పంతొమ్మిది

2. పొడుగ్గా ఉండే కూరగాయ ఏది? (      )

   అ) పొట్లకాయ    ఆ) గుమ్మడికాయ    ఇ) దోసకాయ    ఈ) వంకాయ

3. రాత్రిపూట ఆకాశంలో మెరిసేవి ఏవి?

   ______________________________

**3) కింది వాక్యాలలోని సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయండి. చదవండి.**

చైత్రమాసంలో మల్లెలు పూస్తాయి.

శ్రావణ మాసంలో వర్షాలు కురుస్తాయి.

ఆశ్వయుజంలో వెన్నెల కాస్తుంది.

మార్గశిరంలో మంచు కురుస్తుంది.

__________ __________ __________ __________

__________ __________ __________ __________

__________ __________ __________ __________



**4) ఉక్తలేఖనం:**

1. __________  2. __________  3. __________  4. __________

5. __________  6. __________  7. __________  8. __________

9. __________  10. __________

ఉపాధ్యాయుని సంతకం ____________

AP SCERT

# 12వ రోజు

## వాక్యాలు, పేరాలు

**అభ్యసన ఫలితాలు :**

- వాక్యాలను, పేరాలను చదవగలరు.
- వాక్యాలను చదవగలరు, రాయగలరు.

**భాషాక్రీడ : డామినో ఆట**


కింద చూపిన విధంగా వాక్యాలను రెండు భాగాలుగా చేసి, డామినోకార్డులపై రాయాలి. విద్యార్థులను పిలిచి డామినోకార్డులను జతపరిచి, వాక్యాలను చదివించండి. బోర్డుమీద రాయించండి.

దిక్కులను తెలిపేది | దిక్సూచి

పెరుగును చిలికేది | కవ్వం.


అమ్మ | మొదటి దైవము.





**వాక్యాలను చదవండి. మరికొన్ని వాక్యాలు చెప్పండి.**

1. అమ్మకు అమ్మను అమ్మమ్మ అంటారు.
2. కుండలను మట్టితో చేస్తారు.
3. తాటి ఆకులతో చాపలను అల్లుతారు.
4. విమానం గాలిలో ఎగురుతుంది.



**మాబడి**

మాబడి మాకు చదువులు నేర్పే గుడి. మేము బడిలో అడుగుపెట్టగానే అందమైన బొమ్మలు గోడల నిండా కనిపించి పలకరిస్తాయి. పెద్ద ఆటస్థలంలో మేమంతా ప్రార్థన చేస్తాం. ప్రార్థనలో ఎన్నో మంచి విషయాలు మా ఉపాధ్యాయులు చెబుతారు. ఆటలతో, పాటలతో నేర్చుకునే పాఠాలు మేము ఇంటికి వెళ్లిన తర్వాత కూడా గుర్తుచేసుకుంటాం. మేము బడిలో నేర్చుకున్న ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో సంతోషంగా చెప్పుకుంటాం. మేము పెంచుకునే మా బడితోట పూల మొక్కలతో, కూరగాయల మొక్కలతో పచ్చగా కళకళలాడుతుంది. మా బడి తోటలో పెరిగే కూరగాయలు, పండ్లు మేము మధ్యాహ్నం భోజనంలో వినియోగించుకుంటాం. మా బడి మాకు ఎన్నో విషయాలు నేర్పిస్తుంది. ఎన్నో అనుభవాలను ఇస్తుంది. అందుకే మా బడి మాకొక గుడి.

అ) ఉపాధ్యాయుడు పేరాను చదివి వినిపించి, ఈ కింది ప్రశ్నలను అడగాలి.

1. చదువులు నేర్పే గుడి ఏమిటి?
2. ప్రతిరోజూ మనం బడిలో ఏమేమి నేర్చుకుంటాము?




ఆ) పై పేరాను చదివి, కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. పేరాలోని ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలు గుర్తించి రాయండి.

_____________ _____________ _____________ _____________

2. మీ బడిలో పెంచిన, మీకు తెలిసిన కూరగాయలు, పూలమొక్కల పేర్లు రాయండి.

_____________ _____________ _____________ _____________


AP SCERT

సాధనపత్రం 12 | వాక్యాలు, పేరాలు | తేది

## చదవడం - వ్యక్తపరచడం

**1) కింది వాక్యాలు చదవండి.**

1. శ్రద్ధతో చేసిన పని విజయవంతం అవుతుంది.
2. ఒక మడుగులో మూడు చేపలు ఉన్నాయి.
3. సూర్య దువ్వెనతో తల దువ్వుకున్నాడు.
4. చేతికి గాజులు అందం.





## రాయడం

**2) కింది పేరాను చదవండి. ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.**

### చిలిపి కుందేలు



అడవిలో కొత్త కొత్త ఆటలు ఆడే కుందేలు ఉండేది. అది రోజూ ఒక కొత్త ఆటను కనుగొనేది. ఒక రోజు దాగుడుమూతలు, మరో రోజు రాళ్లతో లెక్కల ఆట, ఇంకో రోజు పూలతో రంగుల ఆట, ఇలా రకరకాల ఆటలు ఆడించేది. కుందేలు ఆటలకు అడవిలోని జంతువులు, పక్షులు ఎంతో సంతోషించేవి. ఎంతో ఉత్సాహంగా ఆటలలో పాల్గొనేవి. ఆటల మధ్యలో పాటలు, నవ్వులు, చప్పట్లు కూడా వినిపించేవి. కుందేలు ఎప్పుడు కొత్త ఆట ఆడిస్తుందా! అని ఎదురుచూస్తూ ఉండేవి. ఆటలు ఆడిన తరువాత అన్ని ఆనందంతో గంతులు వేసేవి.

ఒక రోజు కుందేలు కలసి చేద్దాం అనే కొత్త ఆటను ఆడుదాం అని చెప్పింది. ఆ ఆటలో అందరూ కలిసి ఒక పనిని పూర్తి చేయాలి. అంటే, జట్టులో అందరూ కలసి పండ్ల బుట్టను తయారు చేయాలి. కుందేలు జట్టు, తాబేలు జట్టు పోటీ పడ్డాయి. ఇరు జట్లలో ఉన్న పక్షులు ఆకులు, ఈనెలు తెచ్చాయి. వేగంగా బుట్టను అల్లేసాయి. కోతులు చక్కని రంగురంగుల పండ్లు తెచ్చాయి. ముందుగా కుందేలు జట్టు పండ్లబుట్టను తయారుచేసేసాయి. ఆట పూర్తయ్యాక కుందేలు తన జట్టువారందరితో పండ్లబుట్టను పట్టుకుని వయ్యారంగా నడిచింది.

**1. కుందేలు ఏయే ఆటలు ఆడించిందో రాయండి.**

______________________________

**2. కోతులు ఏయే పండ్లు తెచ్చి ఉంటాయో ఊహించి రాయండి.**

______________________________

**3) ఉక్తలేఖనం:**

1. ________ 2. ________ 3. ________ 4. ________
5. ________ 6. ________ 7. ________ 8. ________
9. ________ 10. ________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT


https://amarayathiteacher.com

1. కింది అక్షరాలతో ఏర్పడే పదాలను రాయండి.

గ, ర, క, వ ____________ ____________ ____________ ____________

2. కింది పదాలలో ఏత్వం ( ే ), ఒత్వం ( ొ ) తో ఉన్న పదాల కింద గీత గీయండి.

కొడవలి, ఔటు, గోడ, చేను, బూర, మేడ, పొగరు, గొడుగు, జాతర, పోరు, రేపు, చిలక, జొన్న, మేక, రోలు, సొగసు, పేరు, కొడుకు.

3. 'గుడి'( ి ) గుణింతం ఉన్న పదాలు రాయండి.

______________________________________________

4. క, ర, అ అక్షరాలతో ఏర్పడే అర్థవంతమైన పదం ఏది? (     )

అ) అకర ఆ) అరక ఇ) రకఅ ఈ) రక

5. కింది పదాలలో అల్పప్రాణ, మహాప్రాణాక్షరాలు కలిగిన పదాలను వేరు చేసి రాయండి.

పలక, శంఖం, మంచం, ఫలకం, పడమర, రథం, ఝషం, కరం, జలగ, ఛత్రం

| అల్పప్రాణాక్షర పదాలు | మహాప్రాణాక్షర పదాలు |
|---|---|
| ____________ | ____________ |
| ____________ | ____________ |
| ____________ | ____________ |
| ____________ | ____________ |
| ____________ | ____________ |

6. అక్షరాలను కలిపి ఏర్పడే పదాలను చదవండి. రాయండి.

అర
పర
నడ
నల
మర

క

____________
____________
____________
____________
____________

7. కింది వాక్యాలను చదవండి. సరైన చోట ఒత్తు చేర్చి వాక్యాలు తిరిగి రాయండి.

అ) కొమ మీద కోతి. ____________

ఆ) సగు బియం పాయసం. ____________

ఇ) తెలని వెనెల. ____________

ఈ) రెకల గుఱం. ____________

ఉ) మబులో జాబిలి. ____________

8. కింది పదాల వరుస క్రమం సరిచేసి, సరైన వాక్యం గుర్తించండి. (     )

తియ్యగా చెరకు ఉంటుంది గడ

అ) తియ్యగా చెరకుగడ ఉంటుంది. ఆ) చెరకుగడ తియ్యగా ఉంటుంది.

ఇ) ఉంటుంది తియ్యగా చెరకుగడ. ఈ) గడచెరుకు తియ్యగా ఉంటుంది.

AP SCERT

**9. కింది పదాల అంత్యాక్షరిని పూర్తి చేయండి.**

వనజ ⇨ జడ ⇨ ________ ⇨ ________ ⇨ ________ ⇨ ________

**10. కింది పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

అ) చెట్టు : ________________________________

ఆ) ఆనందం : ________________________________

**11. కింది ఖాళీలను సరైన అక్షరాలతో పూరించండి.** (      )

1. పా ___ టం
2. చదు ___
3. ___ లుగు

అ) క, చే, త   ఆ) ట, వు, తె   ఇ) వు, మ, తె   ఈ) డ, వు, తె

**12. 'పెద్దలమాట చద్దిమూట' – ఈ సామెతలో 'చద్దిమూట' అంటే మీకు ఏమి అర్థం అయిందో రాయండి.**

జవాబు : ________________________________

**13. వాన కురుస్తున్నప్పుడు మీరు ఏం చేస్తారో నాలుగు వాక్యాలు రాయండి.**



________________________________

________________________________

________________________________

________________________________

ఉపాధ్యాయుని సంతకం

AP SCERT



https://amaravathiteacher.com

# సంసిద్ధత

## సరళపదాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అరక | ఉడత | శతకం | ఆచరణ | పలకడం | ఇవతల | ఇచట |
| వచనం | తరగటం | చదరంగం | తలగడ | ఈదర | గమనం | సహనం |
| చదవటం | సవరణ | ఊయల | సతతం | గగనం | ఎకరం | కమలం |
| పరవశం | పడమర | సంకలనం | నయనం | చదరం | ఏడవ | మరక |

## గుణింత పదాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఆదాయం | బృందావనం | కోరిక | అనుభవాలు | ఉపాయం | హృదయం | గెలుపు |
| పరుగుపందెం | గంగాళం | కృషి | కైవసం | తేజోమయం | శునకం | గారెలు |
| తుఫాను | తరువు | ఆకుకూరలు | కూతురు | టెంకాయ | గురువు | కెరటాలు |
| భాగవతం | దొండకాయ | చెరువులు | దీపావళి | చురుకుదనం | కాకర | దౌడు |

## ద్విత్వాక్షర పదాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉత్తరం | కట్టడం | సగ్గుబియ్యం | రొయ్యలు | బొమ్మలు | పిల్లలు | గవ్వలు |
| కొత్తిమీర | కుర్రవాడు | నల్లకాకి | చిట్టెలుక | ఎత్తుగడ | గజ్జెలు | చిట్టిచెల్లెలు |
| కస్సుబుస్సు | సబ్బుబిళ్ళ | అగ్గిపెట్టె | అన్నదమ్ములు | తెల్లకొంగ | కవ్వము | చుట్టరికం |

## సంయుక్తాక్షర పదాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| నమస్కారం | నక్షత్రాలు | సూర్యుడు | పొట్లకాయ | వర్ణమాల | గ్రామము | అమావాస్య |
| చంద్రుడు | తూర్పు | కల్మషం | మహాత్ముడు | మంత్రాలు | ఆరోగ్యం | పౌర్ణమి |

## వాక్యాలు

1. ఒకరికి ఒకరు సాయం చేసుకోవాలి.
2. గడచిన కాలం తిరిగి రాదు.
3. కష్టపడకుండా ఫలితం దక్కదు.
4. విలువైన కాలాన్ని వృథా చేయరాదు.
5. రైతు దేశానికి వెన్నెముక.
6. పచ్చదనం, పరిశుభ్రత ప్రగతికి మూలం.
7. విద్యవలన వినయం, వివేకం కలుగుతాయి.
8. కష్టపడితే విజయం మన సొంతమవుతుంది.
9. పెద్దలను గౌరవించడం మన బాధ్యత.
10. సహనం మనిషికి గొప్ప ఆభరణం.
11. క్రమశిక్షణ విజయానికి పునాది.
12. ఐకమత్యమే మహాబలం.
13. బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలే వస్తాయి.
14. ప్రతి పౌరుడు మంచి ఆశయాలను కలిగి ఉండాలి.

AP SCERT